# కృతజ్ఞతార్పణ 2022

ప్రియమైన సహోదర, సహోదరిమణులారా,

2022, అక్టోబరు, 2వ తేది ఆదివారము దినమున మనము చర్చ్ యొక్క కృతజ్ఞతార్పణ దినమును సమీపించుచుండగా, మనము దేని విషయమై కృతజ్ఞత కలిగియున్నామో ఆలోచించే అవకాశమును కలిగి యున్నాము: మన విశ్వాసము, కుటుంబము, స్నేహితులు, మరియు మన జీవితాల్లోని అనేక దీవెనలు.

తరచూ మన కృతజ్ఞతాభావము గతాన్ని మరియు వర్తమానాన్ని ఆవరించి ఉండి, దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు తగినంత కారణాన్ని అందిస్తుంది!

మన కృతజ్ఞతకు మరింత గొప్ప సమర్ధనను కలిగి ఉన్న భవిష్యత్తు వైపు మనము చూడాలని నేను కోరుకుంటున్నాను. మన త్రియేక దేవుడు మన భవిష్యత్తు కొరకు భద్రపరచిన దానితో ఈ రోజు మన జీవితంలో మనకున్న దేనిని పోల్చలేము. దేవుని రక్షణ ప్రణాళికను గూర్చి మన కొరకు మరియు సమస్త మానవాళి కొరకు వాస్తవానికి దేవుని మనస్సులో ఏమి ఉన్నదో మనము ఆలోచిద్దాము.

దేవుడు:

1) ఆయనతో పరిపూర్ణమైన సహవాసములోనికి మనల్ని నడిపిస్తాడు.

2) ఖచ్చితముగా పరిపూర్ణమైన – పునరుత్థాన శరీరాన్ని అనుగ్రహిస్తాడు

3) మనలను క్రీస్తుతో కలిసి సేవ చేయడానికి అనుమతిస్తాడు

4) మనలను క్రీస్తు వలె పరిపూర్ణులుగా చేస్తాడు – ఆయన స్వరూపం మరియు స్వభావం

5) మన ప్రియులతో మనలను తిరిగి కలుపుతాడు

6) సమస్తమైన దుఃఖాన్ని, బాధను, పాపాన్ని, చెడును తొలిగించి, ప్రేమ పరిపాలించే చోట పరిపూర్ణ శాంతిని ప్రసాదిస్తాడు

7) మనకు పరిపూర్ణమైన క్రొత్త సృష్టిని అనుగ్రహిస్తాడు

మనము సమయమును వెచ్చించి మన కొరకు మరియు వాస్తవముగా ప్రతి ఒక్కరి నిర్ణీత సమయమున మానవులందరి కొరకు మన భవిష్యత్తు, మన త్రియేక దేవుడు, రక్షణ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యత ఏమిటో అను విషయములో తీవ్రముగా నిమజ్జులమై ఉందాము. దేవుని కుమారుణ్ణి పంపించడం ద్వారా ఆయన ప్రేమ నిరూపించబడింది. తను, నిన్ను, నన్ను ప్రేమించు చున్నాడనియు, తన యోగ్యతలో మరియు తన మహిమలో మనకు పాలు ఇస్తానని చూపించుటకు, యేసుక్రీస్తు మృతి చెందును.

దేవుడు మనకు ప్రతిదీ అనుగ్రహించి, మన భవిష్యత్తును భద్రపరచాలని కోరుకుంటాడు మరియు వాస్తవానికి ప్రతిఫలంగా మన నుండి చాలా తక్కువ అడుగుతాడు, గొప్ప త్యాగములు మన నుండి ఆపేక్షించబడుటలేదు, కేవలము మన విశ్వాసము, నమ్మకం మరియ ఆయన పట్ల మన ప్రేమ ఆపేక్షించబడుతుంది.

మన ప్రేమ క్రియాశీలంగా ఉన్నప్పుడు, డివైన్ సర్వీసులో సహవాసము చేయడం మనము కష్టముగా భావిం–చము, దేవునిపట్ల మరియు మన పొరుగువారిపట్ల మనకున్న ప్రేమను ధృడమైన రీతిలో వ్యక్తం చేసే మార్గాలను మనము కనుగొంటాం, మనము మన కృపవరములతో ప్రభువును సేవించడంలో చురుకుగా పాల్గొంటాము.

“క్రీస్తునందు ఏకముగానుండుట” అనేది కేవలము ఒక సంవత్సరీక ఆదర్శవాక్యము మాత్రమే కాదు; దశలవారీగా, ఇది ఎవరు, ఏమిటి మరియు మనమెక్కడ చేరదలుచుచున్నాము. ఇది గతం, వర్తమానం మరియు ఇది భవిష్యత్తు, ఇక్కడ మనము సదాకాలము పరిపూర్ణ స్థితిలో క్రీస్తుతో ఉంటాము.

మీకును మరియు మీ ప్రియులకును ఆశీర్వాదకరమైన కృతజ్ఞతార్పణ శుభములు.

మార్క్ వోల్

**Thanksgiving**
2 October 2022
Telugu